# 5th Joint Meeting of the India-Japan Act East Forum

January 28, 2021

## భారత్-జపాన్ యాక్ట్ ఈస్ట్ ఫోరమ్ 5వ ఉమ్మడి సమావేశం

జనవరి 28, 2021

1. భారత్-జపాన్ యాక్ట్ ఈస్ట్ ఫోరమ్ (ఏఈఎఫ్)కు సంబంధించి 5వ ఉమ్మడి సమావేశాన్ని న్యూఢిల్లీలో 28 జనవరి 2021న భారత్-జపాన్‌లు నిర్వహించాయి. ఈ సమావేశానికి విదేశాంగ కార్యదర్శి శ్రీ హర్ష్ వర్ధన్ శ్రింగ్లా, మరియు భారత్‌లో జపాన్ రాయబారి గౌరవనీయ శ్రీ సుజుకి సతోషి సహా సారథ్యం వహించారు.

2. భారత్‌లో ఈశాన్య ప్రాంతంలోని వివిధ ప్రదేశాల్లో జల విద్యుత్, స్థిరమైన అభివృద్ధి, జలవనరుల వినియోగం, అలాగే నైపుణ్యాల అభివృద్ధి సహా ప్రస్తుతం అమలవుతున్న వివిధ ప్రాజెక్టుల పురోగతిని ఏఈఎఫ్ సమీక్షించింది. భారత్-జపాన్ ద్వైపాక్షిక సహకారం కింద చేపడుతున్న పలు కొత్త ప్రాజెక్టుల గురించి వారు చర్చించారు అదేవిధంగా ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయ సంబంధ పరిశ్రమలు మరియు చిన్న మధ్య తరహా పరిశ్రమలు (ఎస్ఎంఈలు), వెదురు సంబంధ పరిశ్రమల అభివృద్ధి, స్మార్ట్ సిటీ, పర్యాటకం మరియు ప్రజా రాకపోకలు వంటి కొత్త రంగాల్లో సహకారంపై కూడా అభిప్రాయాలను పంచుకున్నారు.

3. 2017లో ఏఈఎఫ్‌ను నెలకొల్పిన నాటి నుంచి ఈశాన్య ప్రాంతం ఆధునికీకరణ కోసం భారత్-జపాన్ ద్వైపాక్షిక సహకారాన్ని క్రమబద్ధీకరించడంలో ఈ ఫోరమ్ పోషించిన కీలక పాత్రను విదేశాంగ కార్యదర్శి మరియు జపాన్ రాయబారి కొనియాడారు. భారత్ అనుసరిస్తున్న "యాక్ట్ ఈస్ట్ పాలసీ" మరియు "స్వేచ్ఛాయుత మరియు విశాల దృక్పథంతో కూడిన ఇండో-పసిఫిక్" కోసం జపాన్ విజన్ కింద ఈశాన్య ప్రాంతంలో భారత్-జపాన్ సహకారం కోసం ఏఈఎఫ్ ఒక వేదికగా నిలుస్తోంది.

**న్యూఢిల్లీ**

**జనవరి 28, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.